# 300 వచ్చి క్రీస్తును చూడుఁడి

రా – కాంభోజి తా–ట

రారె యేసుని జూతము – కోరిక దీర – రారె యేసుని జూతము = రారె యేసుని జూడ – రారాజై మన జీవా – ధార కరుణామృత – సారమై యున్నాఁ డు॥రారె॥

1. సారహీన మగు [1]సం – సారాబ్ధిలోఁ జిక్కి – భారమనుచు నీత – నేరని వారికి [2]తారకమైన దేవకు – మారుఁడు యేసుఁడూ [3]రార్చు చుండు టకు – [4]భూరిసహాయ – కారియై చేయూతకుఁ = గోరి యిచ్చుచు క్షేమ – తీరం బునకుఁ జేర్చ– దారిఁ జూపుచు మావి – చారముల్ దొలఁగించు ॥రారె॥
2. ఘోరమైన పాప – భారంబు మోయుచు – దారిఁ గానక తారు – మారు లైన నరులఁ – గూరిమితోఁ బిల్చును – [5]నారక బాధ – [6]లూరక దొలఁ గించుచు – నీరసు లంచు – భారంబు తా మోయుచు = నోరి మధి కముఁ జూపి – నేరంబు బాపి శృం – గారమైన మోక్ష – ద్వారమై యున్నాఁడు ॥రారె॥
3. కారుణ్యుఁడును నిర్వి – కారుఁడు దురితోప – కారుండు శుద్ధాలం – కారుండౌ యేసుని – నే రీతిగా వింటిమో – యా రీతి మో – [7]క్షారామ మున జూతుము – సార [8]వాక్య – ధోరణిన్ బడి పోదము = దారుణం బగు శ్రమలు – బారుబారుగా నున్న – [9]పోరి దాఁటి ప్రభునిఁ – జేరి సుఖింతము ॥రారె॥
4. ఆ రమ్యపురిన బ్రే – మారగించుచు నిత్య మారోగ్యముకు బొంది – సారెసారెకుఁ బ్రభుని – [10]నారావముగ స్తోత్రము – [11]చారుతర దే –వా రాధనముఁ జేతము – నోరార నా – పేరు నే పూజింతుము = దూరస్థులై యున్న – వారలం దన రక్త – ధారోదకముచేఁ [12]జే – కూరునట్లుగఁ జేయు

– బేతాళ జాన్

[1]సముద్రమువంటి లోక జీవనము. [2]దాటించునదియై. [3]ఓదార్చుట. [4]గొప్ప [5]ఘోరమైన. [6]ఉచితముగ. [7] తోఁటలో. [8] వాక్య ప్రవాహములో. [9] పోరాటము. [10] శబ్దముతో. [11]మనోహరమైన. [12] చేతికి దొరుకునట్లుగ.



# 301 రక్షణాహ్వానము

శ్రీరాగము తా–త్రిపుట

రారో జనులారా – వేగముఁ గూడి – రారో ప్రియులారా– శాశ్వతమైన –ఘన రక్షణఁ జేర = [1]సారాసారముల్ = సమ్మతిగాఁ జూచి – [2]ధీరత్వమునఁ క్రీస్తు – జేరు దారిఁ గోరి ॥రారో॥

1. అనుమానము లన్ని – మీరలు మాని – [3]ఆద్యంతము లేని = కనికరము చేత – మనల రక్షింపను – దన జీవము నిచ్చు – ఘనునిఁ క్రీస్తుని గొల్వ ॥రారో॥
2. మన పాపము లన్ని –మోయను దే – వుని చేఁ బనిఁ బూని = మనుజావ తారుఁడై – వినుట కద్భుతమైన – పను లెన్నో చేసి సి – ల్వను బడిన ఘనుఁ జేర ॥రారో॥
3. పాపాత్ము లగు వారి – భారముఁ [4]ద్రుంచు – బలుడైన యుపకారి = ఓపికతోఁ దన – దాపుఁ జేరిన వారి – శాపము తా మోసి – కాపాడు ఘనువేఁడ॥రారో॥
4. తన యాత్మకుఁ గీడు – గల్గించెడు – ఘనత లెల్లను [5]పాడు =[6]తనువు నిత్యము గా – దని యభిమాన – మును వీడి మన క్రీ –స్తుని జడ గతిఁజూడ ॥రారో॥
5. సకలాంతర్యామి – నిరాకారు – డొకడే యంతట సామి = ప్రకట ముగా మర్త్యు – లకునెల్ల మధ్యస్థు – డొకడే క్రీస్తుడు సం – రక్షకుడై యిలుకు వచ్చె ॥రారో॥

– పురుషోత్తము చౌదరి

[1]సారము గలవి, సారములేనివి. [2]ధైర్యముతో. [3] నిత్యమైన. [4] తీసివేయు, పనికిరానివి. [6] శరీరము.